# మన్ కీ బాత్

వాల్. 11



# MANN KI BAAT
## VOL.11

**Illustrations and Cover Art**
Dilip Kadam

**Assistant Artist**
Ravindra Mokate

**Production**
Amar Chitra Katha

**Colourists**
Prakash Sivan, Prajeesh V. P. and M. P. Rageeven

**Layout Artist**
Akshay Khadilkar

**Published by**
Amar Chitra Katha Pvt. Ltd

**TELUGU**

ISBN – 978-93-6127-841-9

Amar Chitra Katha Pvt. Ltd, February 2024

© Ministry of Culture, Govt of India, February 2024
All rights reserved. This book is sold subject to the condition that the publication may not be reproduced, stored in a retrieval system (including but not limited to computers, disks, external drives, electronic or digital devices, e-readers, websites), or transmitted in any form or by any means (including but not limited to cyclostyling, photocopying, docutech or other reprographic reproductions, mechanical, recording, electronic, digital versions) without the prior written permission of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition being imposed on the subsequent purchaser.

You can now get ACK stories as part of your classroom with **ACK Learn**, a unique learning platform that brings these stories to your school with a range of workshops. Find out more at **www.acklearn.com** or write to us at **acklearn@ack-media.com**.



నా చిన్నారి పిల్లలారా,

"మాతా, పితా, గురు, దైవం" అనే సూక్తిని మన సంస్కృతి ఎప్పుడూ నమ్ముతూ ఉంది.

ఎన్.కె. హేమలత అనే తమిళ టీచర్ ఆ సూక్తికి నిదర్శనం. COVID 19 మహమ్మారి సమయంలో, పాఠశాలలు మూసివేయబడినప్పుడు, హేమలత గారు పాఠాల యానిమేషన్ వీడియోలను తయారు చేసి, వాటిని తన విద్యార్థులకు పంచి పెట్టారు.

శ్రీపతి టుడు అనే సంతాలి ప్రొఫెసర్ ఒకరు ఉన్నారు. నెలరోజుల పరిశోధన తర్వాత శ్రీపతి గారు మన రాజ్యాంగాన్ని సంతాలిలోకి అనువదించారు. ఇప్పుడు, చాలా మంది సంతాల్ ప్రజలు తమ హక్కుల గురించి చదవగలరు - ప్రతి భారతీయ పౌరుడు అలా చేయగలగాలి అని కోరుకుంటున్నాను.

అయితే, ఒక గొప్ప గురువు తరగతి గదిలోనే ఉండాలని లేదు.

అబ్దుల్ గఫర్ ఖత్రీ, రోగన్ కళాకారుడు, 200 మంది అమ్మాయిలకు ఈ పురాతన క్లోత్ పెయింటింగ్‌లో శిక్షణ ఇచ్చాడు, చారిత్రాత్మకంగా పురుష-ఆధిపత్య రంగంలో వారికి స్థానం కల్పించాడు. అదేవిధంగా, నాగాలాండ్‌లోని లిడి క్రో సొసైటీ తదుపరి తరం కోసం వర్క్‌షాప్‌లను నిర్వహించడం ద్వారా నాగా సంప్రదాయాలు అంతరించిపోకుండా ఉండాలనే లక్ష్యంతో ఉంది.

గాంధీజీ చెప్పినట్లుగా, "ఒకరి జ్వాల నుండి వెయ్యి కొవ్వొత్తులను వెలిగించవచ్చు." కష్టపడి నేర్చుకోండి మరియు అందరికీ నేర్పించండి. మీరు వేరొకరి కొవ్వొత్తిని వెలిగించినప్పుడు, అది మార్పుకు దారితీసే వెలుతురు కావచ్చు.



# కంటెంట్స్


| | | |
|---|---|---|
| 1 | అబ్దుల్ గఫూర్ ఖత్రీ | 3 |
| 2 | బందు ధోత్రే | 6 |
| 3 | దైతారీ నాయక్ | 9 |
| 4 | లిడి క్రా సొసైటీ | 12 |
| 5 | మార్టినా దేవి | 15 |
| 6 | ఎన్.కే. హేమలత | 17 |
| 7 | మా సరస్వతి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ | 19 |
| 8 | స్మార్ట్ గావ్ | 22 |
| 9 | సోనాలి హెల్వి | 25 |
| 10 | శ్రీపతి టుడు | 28 |
| 11 | యువ బ్రిగేడ్ | 31 |

# అబ్దుల్ గఫూర్ ఖత్రీ



పిల్లలు భారతదేశంలో ఎన్నో ఎన్నో రకాల కళలను నేర్చుకుంటున్నారు.
మనం వాటిలో చాలా వాటి గురించి వినలేదు ఏంటి?
మెషిన్ ద్వారా తయారుచేయబడిన కళాఖండాలు మార్కెట్‌ను ఆక్రమించాయి, దినేష్. అవి చౌకగా మరియు సులభంగా లభిస్తాయి.
ART FORMS OF INDIA
తన కళను ఇప్పటి తరానికి నచ్చేలా ఉంచడానికి పోరాడిన అబ్దుల్ గఫూర్ ఖత్రీ అనే కళాకారుడి గురించి మీకు చెప్తాను. అతను ఇప్పుడు దానికి ప్రపంచ స్థాయిలో పేరు తెచ్చిపెట్టాడు.
కథ చెబుతారు! యాహూ!
'రోగన్' కళ పర్షియా నుండి భారతదేశానికి వచ్చిన పురాతన కళ. రోగన్, ఆముదం మరియు రంగుల మిశ్రమం, చేతితో బట్టపై క్లిష్టమైన ప్యాటర్న్స్ తయారు చేయడానికి ఉపయోగిస్తారు.
గుజరాత్‌లోని కచ్‌లోని నిరోనా గ్రామానికి చెందిన ఖత్రీ కుటుంబం అనేక తరాలుగా ఈ కళను అభ్యసిస్తోంది.
1965లో ఖత్రీ కుటుంబంలో ఒక అబ్బాయి పుట్టాడు. అతనికి అబ్దుల్ అని పేరు పెట్టారు. అతను తన కుటుంబం రోగన్ కళను అభ్యసించడం చూస్తూ పెరిగాడు.
ఇప్పుడు మనం దీంట్లోకి కలర్ కలుపుదాం.
వావ్!
దురదృష్టవశాత్తు, 70వ దశకం చివరి నాటికి, ఈ కళారూపం దాదాపు అంతరించిపోయింది
చేతితో చేసిన రోగన్ కళను ఇకపై ఎవరూ కొనాలని అనుకోరు. వారు మెషిన్-ప్రింటెడ్ డిజైన్లతో కూడిన బట్టలను మాత్రమే కొనుగోలు చేస్తారు.
భారతదేశంలోని రోగన్ కళాకారుల చివరి కుటుంబం మనది. మనం ఆపేస్తే ఈ కళారూపం శాశ్వతంగా అంతరించి పోతుంది.


వెంటనే, అబ్దుల్ కూడా పని కోసం పట్టణానికి వెళ్లవలసి వచ్చింది. అతను కొంతకాలం అహ్మదాబాద్‌లో మరియు తరువాత ముంబైలో ఉన్నాడు.
కచ్‌లో కరువు దారుణంగా తయారవుతోంది. రోజువారీ కూలీలకు పని లేదు. నా కుటుంబం ఎలా బతుకుతుంది?
1980ల చివరలో, గుజరాత్ ప్రభుత్వం నుండి రోగన్ కళావస్తువుల కోసం ఆర్డర్ వచ్చింది. అబ్దుల్ ఇంటికి తిరిగి వచ్చి తన కుటుంబంతో కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నాడు.
చాలా కాలం అయింది. నువ్వు రోగన్ నైపుణ్యాలను మళ్లీ నేర్చుకోవాలి అబ్దుల్.
అవును, నాన్నా. నేను నా జీవితాన్ని మన కళకు అంకితం చేయాలని నిర్ణయించుకున్నాను మరియు దానిని సజీవంగా ఉంచడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తాను.
నేటి ప్రపంచంలో రోగన్ను నేటి తరానికి నచ్చేలా ఉంచడానికి నేను ఒక దారిని కనుక్కోవాలి.
ఇంతకు ముందు స్థానిక కమ్యూనిటీలు బట్టలు మరియు ఇతర అవసరాల కోసం కోసం మన బట్టలను కొనుగోలు చేసేవి, కానీ ఇప్పుడు దాని స్థానంలో మెషిన్-మేడ్ క్లాత్ వచ్చింది. ఇప్పుడు మన కళను కొనే చేసే కొత్త మార్కెట్‌ను మనం కనుక్కోవాలి.
నువ్వు చెప్పింది నిజమే అబ్దుల్.
త్వరలో, అబ్దుల్ వాల్ హ్యాంగింగ్‌లతో పాటు బ్యాగ్‌లు, బెడ్‌షీట్‌లు, జాకెట్లు, కుర్తాలు మరియు మరిన్నింటిని చేర్చడానికి సాంప్రదాయ రోగన్ డిజైన్‌లను తిరిగి ఆవిష్కరించారు.


కొత్త వస్తువులు అమ్ముడవుతున్నాయి! పర్యాటకులు పెద్ద ఎత్తున వ్యాపారానికి మళ్ళీ ఊపిరి పోశారు.
కొంతకాలానికి, ఖత్రీ కుటుంబం ఆ కళారూపంపై మరింత ఆసక్తిని పెంచడానికి పర్యాటకులతో ప్రదర్శన వర్క్‌షాప్లు మరియు 'ప్రశ్న మరియు సమాధానాల' సెషన్లను నిర్వహించడం ప్రారంభించింది.
రోగన్ కళ గురించి తెలుసుకోవాలనే ఆసక్తితో, నేడు ఖత్రీ కుటుంబానికి ప్రతిరోజూ 150 కంటే ఎక్కువ మంది సందర్శకులు వస్తున్నారు.
అబ్దుల్ మన హస్తకళను కళ స్థాయికి పెంచాడు. ప్రజలు మరోసారి మనల్ని గుర్తిస్తున్నారు.
తన కళావస్తువుల పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, అబ్దుల్ తన గ్రామంలోని 200 మంది అమ్మాయిలకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించాడు. సాంప్రదాయకంగా పురుష-ఆధిపత్య రంగంలో ఇది ఒక స్మారక దశ.
మేము మీ వయస్సులో ఉన్నప్పుడు మా అన్నదమ్ములకు ఉన్న ఓపిక కంటే మీకు చాలా ఓపిక ఉంది. హా హా!
2014లో, ట్రీ ఆఫ్ లైఫ్‌ను వర్ణించే అబ్దుల్ యొక్క రోగన్ పెయింటింగ్‌లలో ఒకదాన్ని ప్రధాని నరేంద్ర మోడీ అప్పటి USA అధ్యక్షుడు బరాక్ ఒబామాకు బహుమతిగా ఇవ్వడంతో ఈ కళ దాని ప్రాముఖ్యతను సంతరించుకుంది.
ఒంటరిగా రోగన్ కళకు ప్రాణం పోసినందుకు, అబ్దుల్‌కు 2019లో పద్మశ్రీ అవార్డు లభించింది.
ఖత్రీ కుటుంబంలోని పలువురు జాతీయ అవార్డులు కూడా అందుకున్నారు. అబ్దుల్ అంకితభావం మరియు ఆవిష్కరణని మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# బందు ధోత్రే


విద్యార్థులు చర్చ మధ్యలో ఉన్నారు.
తాజ్ మహల్ పూర్వం తెల్లగా ఉండేదని చదివాను. కొన్నేళ్లుగా ఏర్పడిన కాలుష్యం వల్ల ఇప్పుడు పసుపు రంగులోకి మారింది.
కానీ మనం డ్యామేజీలను ఫిక్స్ చేయలేము లేదా దాన్నీ తిరిగి కట్టలేము. చేసేదేమీ లేదు.
అది నిజం కాదు పూజా. మనం స్మారక చిహ్నాలను తిరిగి కట్టలేము, కానీ మనం వాటిని రీస్టోర్ చేసుకోవచ్చు మరియు సంరక్షించవచ్చు. మహారాష్ట్రలోని ఒక ఎన్జీవో శతాబ్దాల నాటి కోటను శుభ్రం చేసి దాన్ని రీస్టోర్ చేసింది.
మహారాష్ట్రలోని చంద్రాపూర్‌కు చెందిన బందు ధోత్రేకి తన మాతృభూమి మరియు ప్రకృతి పట్ల అపారమైన ప్రేమ.
ఇంత పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతూ, ప్రకృతిని చాలా ఇబ్బంది పెడుతున్నాం
TIGER ATTACKS MAN
జిల్లాలో మూడింట ఒక వంతు అటవీప్రాంతంలో ఉంది, కాబట్టి మనుషులు అడవి జంతువులను ఎదుర్కోవడం మామూలు విషయమే.
డిసాస్టర్ మేనేజ్మెంట్ శిక్షణ పొందిన అతను ఈ ప్రాంతం ఎదుర్కొంటున్న ఎన్నో సామాజిక మరియు సహజ సమస్యల గురించి చాలా బాధ పడ్డాడు.
నేను నా నైపుణ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి మరియు ఇలాంటి అత్యవసర పరిస్థితుల కోసం కొంతమంది వాలంటీర్లకు శిక్షణ ఇవ్వాలి.




* మరాఠీలో సోదరి

^మరాఠీలో సోదరుడు



ఎకో-ప్రో దత్తత తీసుకున్న ప్రాజెక్ట్‌లలో ఒకటి చందా కోటను శుభ్రపరచడం మరియు రిస్టోర్ చేయడం.
ఇది చాలా పెద్ద పని, కానీ ఈ కోట చంద్రాపూర్‌కు గర్వకారణం.
అవును, అది మళ్లీ శుభ్రం అయ్యే వరకు మనం ఆగము.
ఆ విధంగా ఎకో-ప్రో యొక్క పది మంది సభ్యుల బృందం కోటను శుభ్రం చేయడం ప్రారంభించింది.
ప్రతి వీకెండ్ మరియు సెలవు రోజు, ఇతర వాలంటీర్లు కూడా బృందంలో చేరతారు.
ఈ రోజు నా దుకాణం తెరవలేదు మరియు నా కొడుకుకు కూడా పాఠశాల లేదు. మేము మీతో చేరచ్చా?
తప్పకుండా!
కోటను రిస్టోర్ చేయడానికి అన్ని వర్గాల ప్రజలు ఎకో-ప్రో ప్రయత్నంలో చేరారు.
200 రోజులు విరామం లేకుండా పని చేసిన తర్వాత, కోటలోని చాలా భాగాలు శుభ్రం చేయబడ్డాయి.
జట్టు సభ్యులారా మనం చాలా దూరం వచ్చాము మన గురించి మరియు మనకు సహాయం చేసిన పౌరులందరి గురించి నేను చాలా గర్వపడుతున్నాను.
అవును!
ఎకో-ప్రో సాధించిన విజయాన్ని ప్రధానమంత్రి కూడా ప్రశంసించారు.
కోటలు మన వారసత్వానికి ప్రతీకలు. మన చారిత్రక వారసత్వాన్ని సురక్షితంగా మరియు పరిశుభ్రంగా ఉంచుకోవడం దేశప్రజలందరి కర్తవ్యం. నేను ఎకోలాజికల్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ని, వారి మొత్తం బృందాన్ని మరియు చంద్రపూర్ ప్రజలను అభినందిస్తున్నాను.

# దైతారీ నాయక్


ఉంగ్! అర్ఘ్!
ఇది చాలా కష్టం!
నాలుగేళ్లుగా రోజూ ఇలాగే చేసిన దైతారీ నాయక్ గురించి చెబుతాను. అతను రాళ్లని తవ్వాడు, మీరు త్రవ్వినట్టు మెత్తని నేలని కాదు. అతను సాధించినది అద్భుతమైనది.
దైతారీ నాయక్ ఒడిశాలోని కియోంఝర్ జిల్లాలోని తాలబైతరణి అనే రాళ్లతో నిండి, పొడిగా ఉన్న గ్రామంలో నివసించారు.
జీవితం చాలా కష్టంగా మారుతోంది. ఇక్కడ ఏమీ పెరగడం లేదు, అందుకు ప్రజలు గ్రామాన్ని వదిలి వెళ్లిపోతున్నారు.
వాళ్ళు ఏం చేయగలరు? ఇక్కడ నీళ్లు లేవు. వర్షాలు కురిస్తేనే పంటలు పండుతాయి, కానీ అన్ని వర్షాలు పడట్లేదు.
ఆ కొండల వెనుక నీరు కారడం నాకు వినిపిస్తోంది కానీ ఇక్కడికి ఒక్క చుక్క కూడా రాదు.
దైతారీ వాళ్ళ గ్రామం వెనుక ఉన్న గోనాసిక కొండ గుండా గుప్త బైతరణి నది ప్రవహిస్తుంది.
ఆ నీరు ఇక్కడికి రావడానికి ఏదైనా మార్గం ఉంటే, మన జీవితాలు చాలా సులువవుతాయి.
హా హా! నువ్వు ఇంజనీర్ అయ్యుండాల్సింది, రైతు కాదు.


అలా జరిగితే మన కలలు నిజమవుతాయి.
కానీ కలలు కనడంలో అర్థం లేదు, దైతారీ.
మ్మ్.
1996లో ఒక రోజు తెల్లవారుజామున, దైతారీ ఒక ఇనుప కడ్డీ మరియు ఒక గొడ్డలిని తీసుకున్నాడు...
నువ్వు ఎక్కడికి వెళుతున్నారు?
...మరియు కొండ వైపు బయలుదేరారు.
అతను కొండలో ఒక నది పాయకు చేరుకున్నప్పుడు -
ధంక్
ధంక్!
మరుసటి ఉదయం -
నువ్వేమి చేస్తున్నావు? నిన్న రోజంతా నువ్వు ఇక్కడే ఉన్నావు. నాకు ఏ తేడా కనిపించట్లేదు.
ఈ నీరు మా గ్రామానికి వెళ్లేందుకు కాలువను ఏర్పాటు చేయాలనుకుంటున్నాను. అది జరిగే వరకు నేను తవ్వుతూనే ఉంటాను.
ఆ తర్వాత ప్రతిరోజూ దైతరి కొండను తవ్వేవాడు.
ధంక్
ధంక్
గ్రామస్తులను ఇది ఆశ్చర్యపరిచే దృశ్యం


కొంతకాలం తర్వాత -
అతనిని చూస్తూ నా సమయాన్ని వృథా చేసుకునే బదులు, నేను అతనికి సహాయం చేయచ్చు.
వెంటనే ఇతర గ్రామస్థులు కూడా వీలున్నప్పుడల్లా తనతో చేరేవారు.
నెమ్మదిగా, రాళ్ళ నుంచి దారి రావడం మొదలయింది. నాలుగు సంవత్సరాల పాటు, దైతారీ నది నుండి దిగువకు ఒక కఠినమైన, మూడు కిలోమీటర్ల పొడవైన కాలువను తవ్వారు, చివరికి -
నీళ్లు!మన దగ్గర నీళ్లు ఉన్నాయి!
దైతరి తవ్విన కాలువ వల్ల దాదాపు 100 ఎకరాల తలబాయితరణికి సాగునీరు అందుతుంది. ఒక్క ఏడాదిలోనే గ్రామస్తుల జీవితాలు మారిపోయాయి.
ఇప్పుడు మనం సంవత్సరం మొత్తం పంటలు పండించవచ్చు.
మనం అమ్ముకోవడానికి అదనపు పంట కూడా ఉంది. మన పిల్లలను చదివించడానికి డబ్బు ఉంది.
ఇప్పుడు 'కెనాల్ మ్యాన్ ఆఫ్ ఒడిశా'గా పిలవబడే దైతారీకి 2019లో పద్మశ్రీ అవార్డు లభించింది. అతను మన్ కీ బాత్‌లో కూడా ప్రశంసలు అందుకున్నాడు.
కానీ దైతరీకి ఒక అభ్యర్థన ఉంది.
కాలువ తవ్వారు, కానీ దానిని చూసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం సిమెంట్‌తో బలోపేతం చేయగలిగితే, అది పెద్ద సహాయం అవుతుంది.

# లిడి కేఆర్ఓయూ సొసైటీ


ఇది చాలా రుచిగా ఉంది! ఏంటిది?
దాన్ని ఏమంటారు తెలీదు. దాన్ని ఎలా చేయాలో మా బామ్మకు మాత్రమే తెలుసు.
నువ్వు దాన్ని ఎలా చేయాలో నేర్చుకోవాలి
మన సంస్కృతిని సజీవంగా ఉంచడానికి సరైన దారి దానిని నేర్చుకోవడం మరియు ఆచరించడం. కోహిమాలోని కొందరు వ్యక్తులు యువతలో నాగా సంస్కృతిని ప్రచారం చేస్తున్నారు.
2012లో, కోహిమా.
మన పిల్లలకు మన సంస్కృతితో సంబంధమే లేదు.
అవును, సాంప్రదాయ దుస్తులు, ఆహారం ఇంకా సంగీతం అంటే వాళ్ళకి బొత్తిగా నచ్చదు.
దీన్ని ఎవరూ నేర్చుకోకపోతే, నిదానంగా మన సంస్కృతి చచ్చిపోతుంది.
దాన్ని మన తరువాత తరానికి ఇవ్వడానికి మనం ఏమైనా చేయాలి.


వాళ్ళ సంస్కృతి అంతరించిపోకుండా ఉండటానికి, కొందరు ఆడవారు కలిసి లిడి కేఆర్ఓయూ సొసైటీని స్థాపించారు.
LIDI KROU SOCIETY KOHIMA
సొసైటీలోని చాలా మంది గాయక బృందం సభ్యులు,, వాళ్ళు ఆ సొసైటీలో భాగమయ్యారు.
నాగాల సంప్రదాయ పద్ధతుల గురించి, వారి ఇంటి పద్ధతుల గురించి మరింత తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్న వ్యక్తుల కోసం వారు వర్క్‌షాప్‌లు మరియు క్లాసెస్ నిర్వహించారు...
మేము బియ్యం ఎలా దంచుతామో చూపిస్తాను.
...వాళ్ళ వంటలు వండటం...
ఇప్పుడు వెదురు బొంగు లోపల చేపలను వండవచ్చు.
నేనోసారి తిన్నాను, చాలా రుచిగా ఉంటుంది!
...వాళ్ళ సంగీతం...
ఈ పాటలని రికార్డ్ చేసి, ఒక ఆల్బమ్ తయారుచేద్దాం.
మంచి ఐడియా!
...వాళ్ళ నృత్యాలు...
వాళ్ళు ఈ పిల్లలని బాగా ట్రైన్ చేసారు.
అవును. మన జానపద నృత్యాన్ని ఇంత అందంగా ప్రదర్శించడం నా చిన్నప్పటి నుంచి చూడలేదు.













*సాంప్రదాయ నాగా వస్త్రం, సాధారణంగా స్కర్ట్ మీద ధరిస్తారు

# మార్టినా దేవి



శ్రేయస్ మూడ్ ఏమీ బాలేదు.
గ్రౌండ్ నుండి హాల్ వరకు చాలా కుర్చీలు మోసుకొచ్చింది నేను, కానీ స్పోర్ట్స్ సార్ ఆ పదో తరగతి మహేష్‌కి మాత్రమే ధన్యవాదాలు చెప్పారు.
నువ్వు వెయిట్ లిఫ్టర్ వి అవుతావు ఏమో శ్రేయస్
ఏంటి కుర్చీలు ఎత్తా?!
హ హ హ! నేను చెప్పే కథ విను, ఆ తర్వాత నీకే అర్థమవుతుంది.
2016లో, మణిపూర్‌లోని ఒక మారుమూల గ్రామంలో -
చూడు, నాన్న! కుంజురాణి మణిపూర్ నుంచే. నేను ఆమెలా వెయిట్‌లిఫ్టర్‌ని అవ్వాలనుకుంటున్నా.
మన విజేత మణిపూర్‌కి చెందిన కుంజురాణి దేవి!
పదేళ్ల మార్టినా భారత ఛాంపియన్ వెయిట్‌లిఫ్టర్ కుంజురాణి దేవిపై ఓ కార్యక్రమాన్ని చూస్తోంది.
తప్పకుండా అవ్వచ్చు! నువ్వు కష్టపడాలి అంతే.
నువ్వు ప్రతిరోజూ నా కోసం బరువున్న బకెట్ల నీళ్ళని తీసుకొస్తున్నావు కదా? నువ్వు చాలా బలమైన అమ్మాయివి.


మార్టినా మీద ఆమె తల్లిదండ్రులకు ఆమెపై చాలా నమ్మకం ఉంది. ఆమె అదే సంవత్సరం డిసెంబర్‌లో శిక్షణ ప్రారంభించింది.
ఈ అమ్మాయిలో చాలా సత్తా ఉంది.
అవును, ఆట మీద అంకితభావం కూడా ఉంది.
ఆ అంకితభావం, లక్నోలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) వారి మద్దతు మరియు శిక్షణతో పాటు అనేక విజయాలకు దారితీసింది.
మీరు 2022లోనే వెయిట్‌లిఫ్టింగ్‌లో 39 రికార్డులు సృష్టించారు. మీరు ఇంకా సాధించాల్సింది ఏమైనా ఉందా?
ఎందుకు లేదు! నేను ప్రపంచస్థాయిలో రాణించడానికి ఇంకా చాలా దూరం వెళ్ళాలి, కానీ నేను రాణించగలనని నాకు తెలుసు.
అయితే మీ తర్వాతి లక్ష్యం ఏంటి?
ప్రపంచ యూత్ ఛాంపియన్‌షిప్, ఆ తరువాత ఒలింపిక్స్.
మార్టినాకు తనపై ఉన్న అపారమైన విశ్వాసం ఆమె చెప్పిన మాటల్లోనే తెలుస్తోంది..
నేను మెరుగవుతూనే ఉంటానని నాకు తెలుసు.
ప్రధాని మోదీ తన రేడియో కార్యక్రమంలో ఆమె సాధించిన విజయాలను ప్రశంసించడం మార్టినా విజయానికి నిదర్శనం.




*సెకండరీ స్కూల్ లీవింగ్ సర్టిఫికేట్, దీనిని గ్రేడ్ 10 పరీక్షలు అని కూడా అంటారు

^తమిళనాడులోని ఒక జిల్లా




* సరైన జీవనం మరియు సరైన ఆలోచన గురించి తమిళ ద్విపదల సమాహారం

# మా సరస్వతి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్




*ఉత్తరప్రదేశ్‌లోని జిల్లా

^ఒక అరటి మొక్క ఒక్కసారి మాత్రమే ఫలిస్తుంది. ఆ తరువాత, కాండం కత్తిరించబడుతుంది మరియు కొత్త రెమ్మలు కొత్త మొక్కగా పెరగగలుగుతాయి.


ఒకరోజు, లఖింపూర్ ఖేరీ యొక్క ముఖ్య అభివృద్ధి అధికారి అరవింద్ సింగ్, ఇసానగర్‌లోని సమైసా గ్రామాన్ని సందర్శించి రైతులను కలిశారు.
మీరు ఈ అరటి కాడలను ఏమి చేస్తారు?
పడేస్తాము.
మేము దాంతో ఏదైనా చేయాలనుకుంటున్నాము, కానీ మాకు ఏమి తెలియదు. మంచి అరటి కాండం వృధాగా పోవడం మాకు ఇష్టం ఉండదు.
హ్మ్... ఏం చేయగలనో చూద్దాం.
అక్కడ మాట్లాడిన మహిళ, మా సరస్వతి అనే స్వయం సహాయక సంఘం అధ్యక్షురాలు పూనమ్ దేవి.
అరవింద్ వెంటనే సమస్యకు సమర్థవంతమైన పరిష్కారాలను వెతకడం మొదలుపెట్టాడు. ఒక రోజు -
ఇదే అనుకుంటా, దానికి పరిష్కారం.
అరవింద్ పూనమ్ దేవి మరియు ఆమె బృందాన్ని కలిసాడు.
మనం బనానా స్టెమ్ నుండి ఫైబర్ తీయవచ్చు. బనానా ఫైబర్‌ను బట్టలు, బ్యాగులు మరియు అనేక ఇతర వస్తువుల తయారీలో ఉపయోగిస్తారు. నేను మీ గ్రామంలో ఎక్స్ట్రాక్షన్ యూనిట్‌ని ఏర్పాటు చేయగలను. మీరు ఫైబర్‌ను వెలికితీసే పనిని చేస్తారా?
తప్పకుండా సర్. ఇది మాకు ఆదాయాన్ని ఇస్తుంది మరియు కాడాలను కూడా పనికొచ్చేలా చేస్తుంది.


అరవింద్ వెంటనే సామగ్రిని సేకరించి సమైసాలో అమర్చాడు.
దీన్ని ఎలా ఉపయోగించాలో అర్థం చేసుకోవడానికి మీరు ఆన్‌లైన్ శిక్షణ పొందవలసి ఉంటుంది.
తప్పకుండా సర్, ఇతర మహిళలు శిక్షణ పొందేందుకు కూడా నేను సహాయం చేస్తాను. వెంటనే పనులు మొదలుపెడతాం.
కొన్ని వారాల తర్వాత -
ఇది ఎండిన మరియు వేరు చేయబడిన ఫైబర్.
ఇది అద్భుతంగా ఉంది. నేను దానిని టెస్టింగ్ మరియు ట్రయల్ కోసం కంపెనీలకు పంపుతాను, ఎవరైనా దానిని కొనచ్చు కూడా.
జూన్ 2021లో -
పూనమ్ అక్కా, ఈ లెటర్ మా సరస్వతి గ్రూపు పేరు మీద వచ్చింది.
శుభవార్త అయితే బాగుంటుంది!
అది శుభవార్తే -
గుజరాత్‌కు చెందిన AltMat అనే కంపెనీకి 200 కిలోల అరటి ఫైబర్ కావాలి. మాకు రూ.21,000 టోకెన్ అమౌంట్ ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారు.
అద్భుతం!
ఈ రోజు, సమూహంలోని 40 మంది మహిళా సభ్యుల్లో ప్రతి ఒక్కరు రోజుకు నాలుగు నుండి ఆరు కిలోల ఫైబర్‌ను వెలికితీస్తారు.
రోజూ రూ.400 నుంచి రూ.600 సంపాదిస్తున్నాం. ఈ చొరవ మాకు గొప్ప జీవనోపాధి అవకాశాన్ని కల్పించింది.
మరిన్ని కంపెనీలు ఫైబర్‌ను కొనుగోలు చేస్తాయని మహిళలు ఆశిస్తున్నారు. ఇది వారి ఆదాయాన్ని పెంచడమే కాకుండా, భారీ వ్యవసాయ వ్యర్థాలను విసిరేయకుండా సహాయపడుతుంది కూడా.

# స్మార్ట్‌గావ్




*కాలిఫోర్నియా, యూ.ఎస్.ఏ.లోని నగరం.

^శాన్ జోస్‌లోని ఇండోర్ అరీనా













*ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ జిల్లాలోని గ్రామం

^గ్రామ పెద్ద



మరుసటి సంవత్సరంలో, వాళ్ళ గ్రామంలో ఇంటర్నెట్ సేవ, స్ట్రీట్‌లైట్లు, మరుగుదొడ్లు, మెరుగైన విద్యుత్ సరఫరా మరియు మెరుగైన ఆరోగ్య సేవలను పొందారు.
ఇంటర్నెట్‌ని ఉపయోగించాలనుకునే ఎవరికైనా ఇది కొత్త వైఫై జోన్.
మన ఊరు పూర్తిగా మారిపోయింది. మీరు చేసిన పనికి నేను ఎంత థ్యాంక్స్ చెప్పినా తక్కువే.
వాళ్ళ పని అంతటితో ఆగిపోలేదు. ఒక ప్లాన్‌తో గ్రామంలోని రైతులను కలిశారు.
మన యాప్‌లో, మనకు గ్రామ్ మార్ట్ ఫీచర్‌ని అనేది ఉంది. మీరు అమ్మాలనుకుంటున్న ఉత్పత్తులకి సంబంధించిన సమాచారాన్ని అందులో పెట్టవచ్చు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అది చూసి తమ ఆర్డర్లను ఇస్తారు.
అంటే మధ్యవర్తులు ఉండరు.
దాంతో ఆదాయం కూడా పెరగొచ్చు!
రజనీష్ మరియు యోగేష్ గ్రామంలోని మహిళల ఆదాయాన్ని కూడా మెరుగుపరచడానికి ఒక ప్లాన్ సిద్ధం చేశారు.
యాప్‌లో వ్యాపార అవకాశం అనే ఫీచర్ ఉంది. మీరు మీ వస్తువులలో దేనినైనా అమ్మాలనుకుంటే, మీరు దానిని యాప్ ద్వారా చేయవచ్చు.
प्राथमिक विद्यालय
మీరు మా ట్రైనింగ్ పూర్తిచేసిన తర్వాత మేము మిమ్మల్ని కొందరు వ్యక్తులతో కనెక్ట్ చేస్తాము మరియు మీరు చేసిన వాటిని అమ్మడంలో మరియు మీ ఆదాయాన్ని పెంచడంలో మీకు సహాయం చేస్తాము.
తరువాతి కొన్ని సంవత్సరాలలో, రజనీష్ మరియు యోగేష్ తౌధక్‌పూర్ గ్రామంలో సాధించిన విజయాన్ని మరో 14 గ్రామాల్లో కూడా సాధించారు.
మాటిస్తున్నాము. మీ ఊరికి త్వరలో స్వచ్ఛమైన తాగునీరు అందుతుంది.
మాకు మీ మద్దతు కావాలి అంతే.
ఈరోజు రజనీష్ మరియు యోగేష్ 20కి పైగా గ్రామాలతో పని చేస్తున్నారు మరియు వారితో సహకరిస్తున్న దాదాపు 22 స్టార్టప్లు ఉన్నాయి.
పోతూ పోతూ, మేము దేశంలోని ప్రతి గ్రామాన్ని చేరుకోవాలని మరియు వాటన్నింటినీ స్మార్ట్ గ్రామాలుగా మార్చాలని కోరుకుంటున్నాము.
స్మార్ట్ గావ్ వెంచర్ కాలక్రమేణా ప్రజాదరణ పొందింది మరియు ప్రధాని మోదీ యొక్క మన్ కీ బాత్‌లో కూడా ప్రస్తావించబడింది.

# సోనాలి హెల్వి




*కష్టకరమైన  లెక్కలను త్వరగా చేయడానికి ఉపయోగపడే పరికరం
















*కూర్చొని ఉండే చేసర్లు మరియు పరిగెత్తే ఢిఫెండర్లతో ఆడే ఒక సాంప్రదాయ భారతీయ ఆట

**రైడింగ్ మరియు డిఫెండింగ్ జట్లతో కూడిన సాంప్రదాయ భారతీయ ఆట

^మరాఠీలో అమ్మ అని అర్థం


అంత పెద్ద విజయం తర్వాత, సోనాలికి తన కుటుంబానికి చెప్పాల్సిన సమయం వచ్చిందని అర్థమైంది.
చూడు ఆయి! కబడ్డీ జూనియర్ నేషనల్స్‌లో బంగారు పతకం గెలిచాను.
నువ్వు కబడ్డీ ఆడుతున్నావా?
జూనియర్ నేషనల్స్ ఆ?
మీరిద్దరూ నేను చదువుకుని ఉద్యోగం సంపాదించాలని కోరుకుంటున్నారని నాకు తెలుసు, కానీ నా లక్ష్యం అది కాదు. నేను కబడ్డీని కొనసాగించాలని అనుకుంటున్నాను.
నువ్వు నిర్ణయించుకున్నావ్ కదా. మేము నీ లక్ష్యానికి అడ్డురాము.
నా చెల్లి కొంచం మొండిదే! కానీ ఈరోజు తను మేము గర్వపడేలా చేసింది.
అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడలేదు.
బాగా కష్టపడు సోనాలి, నువ్వు ఊహించనంత ఎత్తుకు ఎదుగుతావు.
సోనాలి కఠినమైన ట్రైనింగ్ మొదలుపెట్టింది మరియు 2008లో మహారాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా మారింది.
నేడు, సోనాలి తన దూకుడు రైడింగ్ శైలికి మరియు అద్భుతమైన ఆల్ రౌండర్‌గా పేరు పొందింది. ఆమె తనకు నచ్చినదాన్ని అనుసరిస్తోంది,తన చదువు మరియు పనిని బ్యాలన్స్ చేస్తోంది..
ఆమె ప్యాషన్ మరియు సంకల్పాన్ని ప్రధాని మోదీ తన రేడియో షో మన్ కీ బాత్‌లో కొనియాడారు.
తన కుటుంబం మరియు సమాజం తన ప్యాషన్ ను ఒప్పుకోకపోయినప్పటికీ, మనసున్న చోట మార్గం ఉంటుందని, సోనాలి నిరూపించింది!
ఇప్పుడు సోనాలి, భారత జాతీయ జట్టులో సెలెక్ట్ కావడం లాంటి ఉన్నత లక్ష్యాలపై దృష్టి పెట్టింది.

# శ్రీపతి తుడు




* ఈ ప్రాంతానికి చెందిన ఒక ట్రైబ్, ఆ ట్రైబ్ బంగ్లాదేశ్ మరియు నేపాల్‌లో కూడా కనిపిస్తుంది
^సంతాలి భాష యొక్క లిపి పేరు


శ్రీపతి భారత రాజ్యాంగం గురించి విన్నారు, కానీ ఇప్పుడు అతను దానిని ఆంగ్లంలో చదవవలసి వచ్చింది.
చారిత్రాత్మకంగా అణచివేయబడిన సమాజంగా, సంతాలులు మన హక్కులను తెలుసుకోవాలి. రాజ్యాంగంలో షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోసం ప్రత్యేక ప్రావిజన్లు కూడా ఉన్నాయి! మనలో చాలామంది దానిని చదవలేకపోవడం ఎంత అవమానకరం.
2003లో, సంతాలి అధికారిక భాషగా గుర్తింపు పొందింది. ప్రభుత్వ పాఠశాలల్లో దీన్ని నేర్పించడం మొదలుపెట్టారు, సంతాలీ పాఠ్యపుస్తకాలకు నెమ్మదిగా డిమాండ్ ఏర్పడింది.
ఇప్పటికే ఉన్న పాఠ్యపుస్తకాలను సంతాలిలోకి అనువదించడానికి నియమించబడిన విద్యావేత్తలలో శ్రీపతి ఒకరు.
2019లో, ఎన్నో సంవత్సరాలు సంతాలీ టీచ్ చేసి, అనువాదంలో ప్రావీణ్యం సంపాదించిన తర్వాత, అతను తన మనస్సులో ఎప్పటినుంచో ఉన్న ప్రాజెక్ట్ గురించి ఆలోచించడం మొదలుపెట్టాడు.
నేను రాజ్యాంగాన్ని నా ప్రజలకు అందుబాటులో ఉంచాలి. నేను దానిని సంతాలిలోకి అనువదిస్తాను.
THE CONSTITUTION OF INDIA
కొంతకాలానికి, COVID-19 లాక్‌డౌన్ అతనికి దాన్ని మొదలుపెట్టే అవకాశం ఇచ్చింది. అతను రాజ్యాంగం యొక్క ఇంగ్లీష్, హిందీ మరియు బెంగాలీ వర్షన్లను చదివాడు.
చాలా క్లిష్టమైన పదాలు ఉన్నాయి. ఇది ఆది జటిల్ కమీ*.
ఎన్నో ఇబ్బందులు వచ్చాయి
కానీ పట్టుదలతో...
'డ్యూయల్ సిటిజెన్షిప్' మరియు డెమొక్రటిక్ రిపబ్లిక్' లాంటి పదాలకు సంథాలీలో సమానమైన పదాలు లేవు. వాటికి బదులుగా, వాటిని చిన్న వాక్యాలుగా వివరిస్తాను.

*చాలా క్లిష్టమైన పని




*"భారత ప్రజలైన మనం, ఏర్పాటు చేయాలని గంభీరంగా నిర్ణయించుకున్నాము...." ఇది ప్రవేశికలోని మొదటి వాక్యం.

# యువ బ్రిగేడ్




*యువ గ్రూప్


వారందరికీ ఉద్యోగాలు ఉండటంతో యువ బ్రిగేడ్ సభ్యులు వీకెండ్స్ లో ఆ గుడిలో పని చేసేవారు.
అయ్యో, ఈ సొరంగం నిండా మట్టి ఉంది.
జాగ్రత్త! పాము!
భయపడకుండా వాళ్ళు పనిని కొనసాగించారు.


నిదానంగా ఆ గుడి అందం కనిపించడం మొదలయింది.
ఈ శిల్పాలన్నీ కాంప్లెక్స్ గా ఉన్నాయి.
నేను దీన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తాను... బహుశా అప్పుడు వేరేవారు మనతో చేరవచ్చు.


కొంతకాలానికి -
మీ పోస్ట్ చూసాను. నాకు సిమెంట్ వ్యాపారం ఉంది. నేను రిస్టోరేషన్ కోసం అవసరమైన మెటీరియల్ ఇవ్వగలుగుతాను.
నేను పెయింట్స్ సప్లై చేస్తాను.


అసలలైన విగ్రహాలు దొంగలించబడ్డాయి. యువ బ్రిగేడ్ వారు కొత్త విగ్రహాలను ప్రతిష్టించి, దెబ్బతిన్న గోడలకు మరమ్మతులు చేసి, నెలల తరబడి కష్టబడ్డారు. వీరభద్రస్వామి ఆలయం మళ్లీ పరిశుభ్రంగా, అందంగా తయారైంది.


అదే సంవత్సరం, మన్ కీ బాత్‌లో ఈ బృందాన్ని ప్రధానమంత్రి ప్రశంసించారు.
నేను భారతదేశంలోని యువతను చూసినప్పుడు, వారిలో 'మేము చేయగలం' అనే విధానం మరియు 'చేస్తాము' అనే స్ఫూర్తి ఉన్నందుకు, నేను ఆనందంగా మరియు భరోసాగా భావిస్తున్నాను. వారికి ఏ సవాలు కూడా పెద్దది కాదు. వారు చేయలేనిది ఏదీ లేదు.



# మన్ కీ బాత్

## వాల్. 11

ప్రధాని మోదీ రేడియో కార్యక్రమం ఆధారంగా రూపొందించిన మన్ కీ బాత్ పదకొండవ సంపుటం, మనసుంటే మార్గం ఉంటుందని నిరూపిస్తోంది.

దైతారీ నాయక్ ఒక గ్రామంలో ఉండేవాడు, అక్కడ భూమి ఎండిపోయి, పంటలు నాశనమవుతున్నాయి, మరియు కొండల వెనుక నుండి నీటి ప్రవాహం ఎప్పుడూ వినబడుతుంది కానీ ఎప్పుడూ కనపడలేదు. ఒక అదృష్టకరమైన ఉదయం, అతను ఇనుప కడ్డీ, గొడ్డలి మరియు చరిత్ర సృష్టించాలనే సంకల్పంతో బయలుదేరాడు. ఏళ్ల తరబడి శ్రమించి, జీవధారతో నిండిన కాలువ ఈ సంకల్పానికి నిదర్శనంగా నిలుస్తోంది.

సోనాలి హెల్వి, తనని తొక్కేస్తున్న పేదరికం అనే బరువులో, ఎన్నో కలలతో జన్మించింది. రిపోర్ట్ కార్డులు మరియు ప్రవేశ పరీక్షలే విజయానికి ఏకైక మార్గంగా భావించే కుటుంబం, కబడ్డీపై ఆమె ఆసక్తిని నిరుత్సాహపరిచింది. కానీ సోనాలి సంకల్పం బలంగా ఉన్నింది. కొన్నేళ్లలో అది ఆమెకు ఎన్ని మ్యాచ్‌లు ఆడిందో, అన్నే పతకాలు తీసుకొచ్చింది, అనుమానంతో ఉన్న వాళ్లే వెన్నుతట్టేలా చేసింది!

శ్రీపతి టుడు తన మాతృభాష సంతాలి సేవలో తన జీవితాన్ని గడిపాడు. భారత రాజ్యాంగం ఈ గిరిజన భాషలో లేదని గుర్తించినప్పుడు అతని సంకల్పం మేల్కొంది. అది చాలా శ్రమతో కూడిన ఈ అనువాదంలో అతనికి అండగా నిలిచింది మరియు సంతాల్ ప్రజలకు వారి హక్కుల మీద పరిజ్ఞానాన్ని అందించింది.

ఈ పదకొండు స్ఫూర్తిదాయకమైన కథలు, మనం ప్రయత్నించడమే మన విజయానికి దారి అని చెబుతాయి.



₹99

www.amarchitrakatha.com
ISBN 978-93-6127-841-9
9 789361 278419